



పెద్దమల్లారెడ్డి-మల్లుపల్లి గ్రామాల వద్ద వాగు పారుతున్న దృశ్యం

## భిక్కనూరులో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం

• పారుతున్న పలు చెరువుల అలుగులు

భిక్కనూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండల కేంద్రంతో పాటుగా మండలంలోని చాలా గ్రామాల్లో సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో మండలంలోని చెరువు, కుంటల్లోకి పెద్దఎత్తున నీరు వచ్చి చేరుతుంది. మంగళవారం తెల్లవారు జామున మండలంలోని బస్వాపూర్ పటేల్ చెరువు అలుగు పారుతుంది. దీంతో ఇరిగేషన్ అధికారులు, గ్రామస్థులు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పెద్దమల్లారెడ్డి-మల్లునల్లి గ్రామాల మధ్యలో వాగు ఉధృతంగా పారుతుండటంతో అధికారులు రాకపోకలను నిలిపి వేశారు. మండలంలోని పలు గ్రామాల్లో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, తమసీల్దార్ సునీత సూచించారు.

### ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

మద్నూర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మద్నూర్ మండలంలోని గోజేగావ్ (మంజీరా) వాగుతో పాటు, పెద్ద శక్కర్గగా మత్తడి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగుల్లోకి, చెరువుల్లోకి భారీగా వరద వచ్చి చేరుతుంది. మంజీరా పరివాహక ప్రాంతంలోని గోజేగావ్, తడిహిప్పర్గా, పెద్ద టాక్లి, హసన్ టాక్లి, కుర్ల, లింబూర్‌వాడి, మదన్ హిప్పర్గా గ్రామాల్లోకి వరద నీళ్లు వచ్చి చేరాయి. అధికారులు అప్రమత్తమై ఆయా గ్రామాలకు ప్రజలు వెళ్లకుండా అడ్డుకట్ట వేశారు. చెరువుల్లోకి వర్షం నీళ్లు చేరుకోవడంతో రైతులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం వరకు ఆయా గ్రామాలకు వెళ్లే విధంగా వరద నీరు తగ్గిపోవడంతో అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లి ప్రజలకు కావలసిన అవసరాలు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు.



నిల్వ ఉన్న యూరియా బస్తాలు

# యూరియా కావాలంటే.. ఇతర ఎరువులు కొనాల్సిందే!

- యూరియాతో పాటు ఇతర పురుగుల మందులు అంటగడుతున్న డీలర్లు
- ఎరువులకే పెట్టుబడి తడిసి మోపేడు అవుతుందంటున్న రైతులు
- జిల్లాలో ఇప్పటి వరకు 41 వేల మెట్రిక్ టన్నుల వినియోగం
- ప్రస్తుతం 3 వేల మెట్రిక్ టన్నుల స్టాక్
- ఇందులో 2 వేల మెట్రిక్ టన్నులు ప్రైవేట్ డీలర్ల వద్దే..

కామారెడ్డి, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఉత్సాహంగా పంటలను సాగు చేస్తున్నారు. అయితే పంటల సాగుకు పెట్టుబడి ఖర్చులకు వెనుకాడడం లేదు. పెట్టుబడిలో ఎక్కువగా ఎరువుల కొనుగోళ్లకే వినియోగిస్తున్నారు. అయితే రైతుల నుంచి యూరియాకు డిమాండ్ నెలకొంటుండడంతో ఫర్టిలైజర్ ప్రైవేట్ డీలర్లు దోపిడీకి తెరలేపారు. యూరియా కావాలంటే ఇతర ఎరువులు, పురుగుల మందులు కొనాల్సిందేనని మెలిక పెడుతున్నారు. ఇతర ఎరువులు కొంటేగాని యూరియా ఇవ్వడం లేదని రైతులు మండిపడుతున్నారు. ప్రస్తుతం యూరియా నిల్వలు సొసైటీల్లో కంటే ప్రైవేట్ డీలర్ల వద్దే ఎక్కువగా ఉన్నాయి. ఇదే అదునుగా భావిస్తున్న డీలర్లు యూరియాకు అదనపు ధర పెంచి ఇతర మందులు కొంటేగాని యూరియా బస్తాలు ఇవ్వడం లేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా పేరిట ప్రైవేట్ డీలర్లు రైతులను దోపిడీ చేస్తున్నారంటూ రైతు సంఘాల నుంచి విమర్శలు వస్తున్నాయి. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ యూరియా తీసుకోవడానికి లింగాపూర్ గ్రామానికి చెందిన మంచాల పెద్దమల్లేష్, మంచాల చిన్నమల్లేష్‌లు యూరియా కొనడానికి వచ్చారు. వారికి యూరియా బస్తాలు ఇవ్వాలంటే పురుగుల మందులు కొనుగోలు చేయాలని చెప్పడంతో రైతులు చేసేదేమి లేక పురుగుల మందులు కొనుగోలు చేయాల్సి వచ్చింది. దీనిపై ఏవో సైతం సందర్శించి వారికి సంజాయిషి నోటీసు అందించినట్లు సమాచారం. గాంధీగంజ్‌లో ఓ ప్రైవేట్ డీలర్ వద్దకు దోమకొండకు చెందిన ఓ రైతు యూరియా కోసం వెళితే మూడు బస్తాలకు రూ.4వేలు అయితే అదే 4 వేలతో ఇతర ఎరువులు కొంటేనే ఇస్తామని లేదంటే యూరియా ఇవ్వమని తెగేసి చెప్పారు. దీంతో సదరు రైతు ఏమిచేయలేక యూరియాతో పాటు ఇతర ఎరువులను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఎదురైంది. కామారెడ్డిలోనే కాకుండా జిల్లాలోని అన్ని ప్రైవేట్ డీలర్లు ఇదేవిధంగా దోపిడీకి పాల్పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



యూరియాతో పాటు పురుగుల మందులు అంటగట్టారని చూపుతున్న రైతులు

### జిల్లాలో 2,952 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు

జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో విస్తారంగానే పంటలు సాగయ్యాయి. ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 5,30,155 లక్షల ఎకరాలలో రైతులు వివిధ పంటలను సాగు చేశారు. దీనికి తగ్గట్టుగానే రైతులు ఎరువులను ఉపయోగిస్తున్నారు. ఈ సీజన్‌లో 48,904 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కానుంది. ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో చీడపీడల నుంచి పంటను కాపాడుకునేందుకు రైతుల నుంచి యూరియా డిమాండ్ నెలకొంటుంది. ప్రస్తుతం ఎరువులలో యూరియా,డీఏపీ రెండు మాత్రమే తక్కువ ధరకు లభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు యూరియాను వినియోగించేందుకు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 41,444 మెట్రిక్ టన్నుల యూరియాను వినియోగించినట్లు వ్యవసాయశాఖ అధికారుల రికార్డులు చెబుతున్నాయి. కామారెడ్డి నియోజకవర్గంలో 9,034 మెట్రిక్ టన్నులు, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 17,331 మెట్రిక్ టన్నులు, బాన్సువాడ నియోజకవర్గంలో 7,232 మెట్రిక్ టన్నులు, జుక్కల్ నియోజకవర్గంలో 7,846 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులు వినియోగించారు. ప్రస్తుతం జిల్లాలో 2,952 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మరో 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఈ సీజన్‌లో అవసరం కానుంది.

### యూరియా పేరిట డీలర్ల దోపిడీ

జిల్లాలోని రైతుల నుంచి పంటల సాగుకు యూరియాకు డిమాండ్ ఎదురవుతోంది. ఇప్పటికే సొసైటీల వద్ద యూరియా నిల్వలు తగ్గిపోయాయి. ప్రస్తుతం ప్రైవేట్ డీలర్ల వద్దే పెద్ద మొత్తంలో యూరియా నిల్వలు (మిగతా 8వ పేజీలో)



మాట్లాడుతున్న కార్యదర్శి జాన్‌వెస్లీ

## మోదీ ప్రభుత్వానికి, ఆర్‌ఎస్‌ఎస్‌కు ప్రజలు సమానత్వంగా ఉండటం నచ్చదు

• సీపీఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీ

కామారెడ్డి టౌన్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి, ఆర్ఎస్ఎస్‌కు ప్రజలు సమానత్వంగా ఉండటం నచ్చదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు ఫంక్షన్‌హాల్‌లో 'రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాట్లాడుతూ ప్రజలలో ఉన్న సమానత్వ ఆర్ఎస్ఎస్, బీజేపీకి నచ్చదని కులాలుగా, మతాలుగా విభజించి విద్వేషాలు పెంచిపోషిస్తున్నాయని తెలిపారు. కులాల్లోనే ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అంటూ కుల అసమానతలు సృష్టిస్తుందని తద్వారా ప్రజలను విడిగొట్టి దోపిడీ వర్గాలకు అనుకూల వైఖరి అవలంబిస్తుందని తెలిపారు. అందుకే సమానత్వం బోధించేరాజ్యాంగాన్ని సైతం మార్చే కుట్ర పన్నుతోందని విమర్శించారు. దేశంలో అత్యధిక సంఖ్యలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలు సంఘటితంగా పోరాటాలకు సిద్ధపడితేనే బీజేపీ ఆగడాలకు అడ్డుకట్ట వేసే అవకాశం ఉంటుందని అన్నారు. దోపిడీ రహిత సమాజం కోసం ఏచూరి పరితపించారని తెలిపారు. దేశంలో ఒక్క శాతం ప్రజల వద్ద 40 శాతం సంపద పోగుపడిందని తెలిపారు. దోపిడీ వ్యవస్థను పెంచి పోషించడంతో శ్రమకు తగ్గ ఫలితం లేకుండా పోయిందని ఆర్థిక సమానత్వం సాధించాలని అన్నారు. ఇక్కడే పుట్టి ఇక్కడే జీవించే వారికి సమాన హక్కులు ఎందుకు లేవు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు వెంకట్ గౌడ్, నాయకులు వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు మోతీరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్ద శక్కర్గా మత్తడి

ఫేస్ టు ఫేస్



## వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

ఏఎస్పీ చైతన్యారెడ్డి

ప్ర: వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి ఏమైన చర్యలు తీసుకుంటున్నారా?

జ: వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి ఇప్పటికే డివిజన్ పరిధిలోని అన్ని పోలీసుస్టేషన్‌ల పరిధిలో ప్రజలతో శాంతి కమిటి సమావేశాలు నిర్వహిస్తున్నాం. శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించడంతో పాటు విగ్రహాల ఏర్పాటులో తీసుకోవాలని జాగ్రత్తలు, నిబంధనలను వివరిస్తున్నాం. భారీ విగ్రహాలు తీసుకువచ్చే సమయంలో అప్రమత్తతో వ్యవహరించాలి.

ప్ర: ఉత్సవాల్లో డీజేల నియంత్రణపై ఏమైన చర్యలు తీసుకుంటున్నారా?

జ: డీజేల వాడకం పూర్తిగా నిషేధించాం. నిమజ్జన సమయంలోనూ డీజేలు వాడకుండా చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: మహిళ కానిస్టేబుళ్ల సేవలు ఏ విధంగా వినియోగిస్తున్నారు?

జ: మహిళ కానిస్టేబుళ్లను ఇప్పటికే అన్ని పోలీసుస్టేషన్‌ల పరిధిలో క్షేత్రస్థాయిలో ఎక్కువగా పని చేసేలా చర్యలు తీసుకున్నాం. ఎస్పీ ఆదేశాల మేరకు పెట్రోలింగ్ వాహనాలు, బ్లూకోట్ వాహనాలతో పాటు ట్రాఫిక్ నియంత్రణలో వారి సేవలు మెరుగ్గా ప్రజలకు అందేలా చూస్తున్నాం. డయల్ 100కు లేదంటే పోలీసుస్టేషన్‌కు మహిళల ద్వారా ఏదైన ఫిర్యాదు అందితే గతంలో మాదిరికాకుండా మహిళ కానిస్టేబుళ్లనే పంపి సమస్య పరిష్కారానికి చేస్తున్నాం.

ప్ర: డివిజన్ పరిధిలో శాంతి భద్రతల సమస్యల నివారణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

జ: డివిజన్ పరిధిలోని అన్ని పోలీసుస్టేషన్ పరిధిలో కానిస్టేబుళ్ల ద్వారా గ్రామాలు, పట్టణాలలో వార్డులకు ఇన్‌చార్జ్‌లుగా వేసి శాంతి భద్రతల సమస్యల నివారణకు కృషి చేస్తున్నాం. షీటీంలను ఏర్పాటు చేసి ఇవ్‌టీజింగ్ చేసే వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అవసరమైతే కేసులు నమోదు చేస్తున్నాం.

ప్ర: రోడ్డు ప్రమాదాల నివారణకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు?

జ: రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్పీ సూచనల మేరకు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టి బైక్‌పైన వెళ్లేవారు హెల్మెట్ ధరించేలా, కారులో వెళ్లేవారు సీటు బెల్ట్ ధరించేలా చూస్తున్నాం. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాన్నాం. ప్రమాదాలు జరిగే చోట బారిగేడ్లు ఏర్పాటుచేశాం. ఉగ్రవాయి, పొందుర్తి వద్ద ప్రమాదాలు చోటు చేసుకోవడంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నాం.

• కామారెడ్డి (ఆంధ్రజ్యోతి)

# వినాయక విగ్రహ తరలింపులో విద్యుత్ షాక్

- పుట్టిన రోజే ఒకరి మృతి, మరొకరికి గాయాలు
- ఆరేపల్లి స్టేజ్ వద్ద ఘటన

పాల్వంచ, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): వినాయక విగ్రహాన్ని తీసుకొస్తున్నామన్న సంతోషం.. కొన్ని గంటల్లో గమ్యం చేరుకుంటామనే ఆనందం.. అంతలోనే ఆవిరి కాగా యువకుడి పుట్టిన రోజే విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో కుటుంబమంతా శోక సముద్రంలో మునిగిపోయింది. వివరాల్లోకి వెళ్లితే.. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన 15 మంది యువకులు వినాయక విగ్రహాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పరిధిలోని పెర్కిట్‌లో కొనుగోలు చేశారు. వినాయక విగ్రహాన్ని తీసుకుని మంగళవారం ఉదయం పెర్కిట్ నుంచి సిరిసిల్లకు బయలు దేరారు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఆరేపల్లి స్టేజ్ వద్దకు రాగానే విగ్రహానికి 11కేవీ విద్యుత్ తీగలు తగలడంతో ఒక్కసారిగా విగ్రహాన్ని తీసుకెళ్తున్న ట్రాక్టర్‌కు విద్యుత్ సరఫరా కావడంతో ట్రాక్టర్‌పై ఉన్న లక్ష్మీనారాయణ(20) అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన సాయిని చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యుత్ షాక్ తగిలిన వీరికి తోటి స్నేహితులు సీపీఆర్ చేసినా లాభం లేకపోయింది. మృతుడు లక్ష్మీనారాయణది సిరిసిల్ల పట్టణంలోని గోపాల్‌నగర్ కాగా మంగళవారం రోజే పుట్టినరోజు కావడం అదే రోజు మృత్యువాత పడటం అందరిని కలిచివేసింది. తీవ్రంగా గాయపడిన సాయిది సిరిసిల్ల పట్టణంలోని సుభాష్‌నగర్. సంఘటన స్థలాన్ని పరిశీలించిన మాచారెడ్డి ఎస్సై అనీల్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



గణపతి విగ్రహం వైర్లకు తగిలిన దృశ్యం



మృతుడు లక్ష్మీనారాయణ(ఫైల్)

### ప్రమాదస్థలిని పరిశీలించిన విద్యుత్ అధికారులు

విద్యుత్ ప్రమాదానికి గురైన ట్రాక్టర్‌ను ఆరేపల్లి స్టేజ్ వద్ద కామారెడ్డి జిల్లా విద్యుత్ అధికారులు పరిశీలించారు. జిల్లా విద్యుత్ అధికారి శ్రావణ్‌కుమార్, డీఈ, ఏఈ ప్రమాదస్థలిని పరిశీలించి ప్రమాద కారణాలను తెలుసుకున్నారు.

## రాజంపేటలో టీఎల్‌ఎం మేళా



మాట్లాడుతున్న ఎంఈవో పూర్ణచందర్‌రావు

రాజంపేట, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి టీఎల్‌ఎం మేళాను ఘనం గా నిర్వహించినట్లు ఎంఈవో పూర్ణచందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి తెలుగు, ఇంగ్లీష్, గణితం పరిసరాల విజ్ఞానం అం కెల నుంచి ఉపాధ్యాయులు టీఎల్‌ఎంలు తయారు చేసి ప్రదర్శించారు. టీఎల్‌ఎం ద్వారా విద్యార్థులకు సులభంగా బోధించవచ్చని తెలిపారు. ప్రతిరోజూ తరగతి గదిలో టీఎల్‌ఎం తయారు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మీ, ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు రమేష్‌గౌడ్, రెడ్డికిషన్, కరుణశ్రీ, విజయలక్ష్మీ, ఆర్పీలు ముదాం స్వామి, శ్రీధర్, రాజేందర్, సీఆర్‌పీలు సాయిరెడ్డి, సూర్యపాల్, రమేష్ పాల్గొన్నారు.

## సిద్ధరామేశ్వర ఆలయంలో భక్తుల పూజలు



భిక్కనూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండల కేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న శ్రీ సిద్ధరామేశ్వర ఆలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారికి ఆల య అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని తీరొక్క పూలతో అందంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# 12 వందల ఎకరాల్లో నీట మునిగిన పంటలు

- పంట పొలాల నుంచి నీరు తగ్గాక పంట నష్టం అంచనా వేస్తాం
- నీట మునిగిన పంటలను పరిశీలించిన ఆర్డీవో పార్థసింహారెడ్డి

నాగిరెడ్డిపేట, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మంజీరా నది నీటి వల్ల మండలంలో వివిధ గ్రామాలలో ప్రాథమిక అంచనా ప్రకారం 12 వందల ఎకరాలలో పంటలు నీట మునిగినట్టు ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో మంజీరా వరద నీటి వల్ల నీట మునిగిన పంటలను పరిశీలించారు. మండలంలో సుమారు 12 గ్రామాల్లో వరి పంటలు మంజీరా వరదనీటి వల్ల ముంపునకు గురికాగా, ఆయన మండలంలోని వెంకంపల్లి, బంజార, చీనూర్, వాడి గ్రామాల్లో పర్యటించి నీట మునిగిన వరి పంటలను పరిశీలించారు. ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి వరద నీటి ఉధృత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వెంకంపల్లి బ్రిడ్జి వద్ద ప్రవహిస్తున్న మంజీరా నది వరద నీటి ఉధృతి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మంజీరా వరద నీటి వల్ల మండలంలోని వివిధ గ్రామాలలో సుమారు 12 వందల ఎకరాలలో పంటలు నీట మునిగినట్టు ప్రాథమిక అంచనా ప్రకారం తెలిసిందని ఆయన తెలిపారు. మంజీరా నదిలో పూడిక పేరుకుపోవడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతుందని దీంతో పంట పొలాల్లోకి నీరు వచ్చి చేరుతున్నట్లు, పంటలు నీట మురుగుతున్నట్టు తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా దిగువకు నీటి విడుదల కొనసాగుతుందని, నీట మునిగిన పంటల్లోంచి త్వరగా నీరు తగ్గేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పంట పొలాల నుంచి నీరు పూర్తిగా తగ్గిపోయిన అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే జరిపి పంట నష్టం అంచనా వేస్తామని ఆయన తెలిపారు. రైతులు ఎలాంటి దిగులు చెందొద్దని ఆయన కోరారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు 12 గృహాలు పాక్షికంగా కూలిపోయినట్టు ఆయన తెలిపారు. ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించనున్నట్టు ఆయన తెలిపారు. మండలంలోని మెల్లకుంట తండాలో వర్షానికి కూలిపోయిన సునిత ఇంటిని ఆర్డీవో పరిశీలించారు. ఆర్డీవో వెంట స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో ప్రభాకర్‌చారి, ఏవో సాయికిరణ్, ఆర్ఐ మొహ్మద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాంచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాకర్ రెడ్డి, కిష్టయ్య, పర్వత్ రావు తదితరులు పాల్గొన్నారు.



వాడి గ్రామంలో నీట మునిగిన పంటలను పరిశీలిస్తున్న ఆర్డీవో

### నిజాంసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన కాసుల

**నిజాంసాగర్:** నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా వదులుతున్న నీటి ప్రవాహాన్ని మంగళవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో సింగూరు నుంచి నిజాంసాగర్‌కు వరద ఉధృతి పెరగడంతో గేట్లను ఎత్తివేసి నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. నిజాంసాగర్ ఆయకట్టు రైతులు, ప్రజలు చెరువులు, నీటి కుంటల వద్దకు వెళ్లరాదని, చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు జాగ్రత్తలు వహించాలన్నారు.



ముంబాజీపేటలో శ్రావణమాస ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

## ముంబాజీపేటలో శ్రావణ మాస పూజలు

లింగంపేట, అగస్ట్ 19 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని ముంబాజీపేటలో మంగళవారం విశ్వహిందూపరిషత్ బజ్‌రంగదళ్‌ల ఆధ్వర్యంలో శ్రావణమాస పూజలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శివాలయంలో, హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూపరిషత్తు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓంకార్ మాట్లాడుతూ హిందు దేవీ దేవతలను భక్తితో ఆరాదిస్తూ సనాతన ధర్మాన్ని కాపాడవలసిన బాద్యత ప్రతీ హిందువుపై ఉందని ఆయన తెలిపారు.

## వ్యవసాయ యాంత్రీకరణపై సబ్సిడీ

కామారెడ్డి రూరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలంలో రైతు సోదరులకు వ్యవసాయ యాంత్రీకరణ పథక ఉప ప్రణాళికలో (ఎస్ఎంఏఎం) భాగాంగా ఈ సంవత్సరం రైతులకు కావాల్సిన పరికరాలు సబ్సిడీలో అందించడానికి అందుబాటులో ఉన్నాయని ఏఈవో దేవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి బ్యాలరీ పంపులు -165, తైవాన్ పంపులు-26, రోటవేటర్లు -12, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ -03, కల్టివేటర్, నాగళ్లు, హాఫ్ కేజీవీల్స్ -13, బండ్ ఫార్మర్ -01, పవర్ వీడర్ -01, బ్రష్ కట్టర్ -2, స్ట్రాబెలర్-3 యాంత్రాలు ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు మహిళ రైతులకు 50 శాతం సిబ్సిడీ, మిగత రైతులకు 40 శాతం సిబ్సిడీ పొందవచ్చన్నారు. కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్‌సీ, రెండు ఫొటోలు, దరఖాస్తు ఫారం తీసుకొని ఈ నెల 25వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## రైతుల సంఘటితమే భారతీయ కిసాన్‌సంఘ్ లక్ష్యం

• భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు పైడి విఠల్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు

తాడ్వాయి, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): రైతుల సంఘటితమే భారతీయ కిసాన్ సంఘ్ లక్ష్యం అని జిల్లా అధ్యక్షుడు పైడి విఠల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రా పహాడ్ రైతు వేదికలో భారతీయ కిసాన్‌సాంఘ్ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతీయ కిసాన్ సాంఘ్‌కు పట్టుకొమ్మలు గ్రామ సంఘ సభ్యులేనని అన్నారు. రైతులకు ఎటువంటి ఆపద వచ్చినా భారతీయ కిసాన్ సంఘ్ అందుబాటులో ఉంటుందని అన్నారు. రైతులను సంఘటితం చేసి రైతును రాజును చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. ఇందులో గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందరావు, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు రైతులు తదితరులు ఉన్నారు.

## వరద బాధితులను పరామర్శించిన సబ్ కలెక్టర్



వరద బాధితులను పరామర్శిస్తున్న సబ్ కలెక్టర్

మహమ్మద్‌నగర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూంకిపల్లి గ్రామంలో సబ్ కలెక్టర్ హిరణ్మయి మంగళవారం పర్యటించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇండ్లలోకి నీరు వచ్చి చేరడం.. శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలిపోవడంతో వారందరిని స్థానిక పాఠశాలలో ఆశ్రయాన్ని కల్పించి భోజన వసతి కల్పించారు. ఈ మేరకు వారిని పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకోవడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సవాయి సింగ్, ఎంపీడీవో అనితా రెడ్డి, నాయబ్ తహసీల్దార్ క్రాంతికుమార్, ఆర్ఐ పాండరి, నాయకులు ఉన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు

● పంట నష్ట పరిహారాన్ని అంచన వేస్తాము: జాయింట్ కలెక్టర్



ముంపుకు గురైన పంటలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

సాలూర/బోధన్,ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): పంటలు ముంపుకు గురైన రైతులు అధైర్యపడవద్దని, మంజీరకు వరద ఉధృతి తగ్గిన వెంటనే పంట నష్టపరిహారాన్ని సంబంధిత అధికారులు అంచన వేసి నివేదికను సమర్పించడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్ రైతులకు భరోసా ఇచ్చారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ సాలూర పరివాహక ప్రాంత మంజీర నది వరద ఉధృతితో పాటు ముంపుకు గురైన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాలూర తహసీల్దార్ శశిభూషణ్, ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు. బోధన్ మండలం హంగర్గ గ్రామాన్ని మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ సందర్శించారు. ఈ సందర్భంగా వర్షానికి తడిసిన పంట పొలాలను సందర్శించారు. గ్రామంలోని వరద ఉధృతిని పరిశీలించారు. రైతులు అధైర్య పడవద్దని, పంట నష్టపరిహార నివేదికలను సత్వరమే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి సంతోష్, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బోధన్‌లో సహస్ర కుంకుమార్చన

బోదన్,ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని పోస్టాఫీస్ వద్ద పెద్ద బజార్ రోడ్డులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణ మాస బహుళ ఏకాదశి సందర్భంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు, లలిత సహస్ర నామ పారాయణం, సహస్ర కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డీఈ యోగేష్, ఆలయ కమిటీ సభ్యులు గంజి వెంకటేశం, గౌరవ అధ్యక్షులు కొత్త రాజేశ్వర్, కార్యదర్శి కమటాల రమేష్, కోశాధికారి పబ్బ మురళి, కిరణ్ కుమార్, మాశెట్టి వెంకన్న, నాగదుర్గ, ముత్యాల నాగనాథ్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైం సమాచారం

### దారిదోపిడీలకు పాల్పడుతున్న భార్య,భర్తల అరెస్టు




వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డిటౌన్,ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి):లిఫ్ట్ అడిగి దారిదోపిడిలకు పాల్పడుతున్న భార్యభర్తలను అరెస్టుచేసి జైలుకు పంపామని ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసుకార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10 న కామారెడ్డిలోని పారడైజ్ హోటల్‌లో పనిచేసే రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామానికి చెందిన పెద్దల రాజు తన డ్యూటి పూర్తిచేసుకుని ఇంటికి వెళ్తుండగా సీఎస్‌ఐ చర్చ్‌గ్రౌండ్ సమీపంలో గుర్తుతెలియని మహిళ లిఫ్ట్ అడిగి రాజు బైక్‌పై ఎక్కి సరంపల్లిలో తనను దింపాలని కోరింది.బైక్‌పై వెళ్తుండగా ఈఎస్ఆర్ గార్డెన్ వరకు రాగానే ఒక గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పైవచ్చి రాజు బైక్‌ను అడ్డుకున్నాడు. రాజు బైక్‌పై కూర్చున్న మహిళ దిగి మరో బైక్‌పై వచ్చిన వ్యక్తితో కలిసి రాజుపై దాడిచేశారు. రాజు జేబులో ఉన్న నగదు రూ.2 వేలు బలవంతంగా లాక్కొని, మొబైల్ ఫోన్ ప్యాటర్న్ లాక్‌ను తీయమని బలవంతంచేశారు. ఆ తర్వాత ఫోన్‌ను లాక్కొని ఎవరి కైన చెబితే చంపేస్తామని బెదిరించారు. దీంతో రాజు పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా ఏఎస్పీ చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో పట్టణ ఎస్‌ఐ నరహరి బృందంగా ఏర్పడి దారిదోపిడి చేసిన వారిని గుర్తించారని తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని బైండ్ల భాగ్య, ఆమె రెండో భర్త లింగంపేట మండలం మత్తడి కిందిపల్లి గ్రామానికి చెందిన రవికు మార్‌లను అరెస్ట్‌చేశామని తెలిపారు. నిందితుల వద్దనుంచి రూ.600ల నగదు, నేరం చేయడానికి ఉపయోగించిన ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన పట్టణ సీఐనరహరి, ఎస్‌ఐ నరేష్, ఏఎస్‌ఐ రంగారావు, కమలాకర్, రాజు,భాస్కర్,రవి,నరేష్‌లను అభినందించారు.

### అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య

సదాశివనగర్,ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ మండలం పద్మాజీ వాడి గ్రామానికి చెందిన అంబిక(40) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పుష్పరాజ్ మంగళవారం తెలిపారు. మృతురాలు మాదరి అంబిక ఆశావర్కర్‌గా విధులు నిర్వహిస్తుండగా,భర్త మరణించగాజీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఇటీవల తన కూతురుకు వివాహం జరిపింది. అప్పుల భారంతో పాటుగా ఒంటరితనం కారణంగా బాధపడుతూ గత కొంత కాలంగా ఆత్మహత్య ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. ఈ ఘనటపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### పేకాటరాయుళ్ల అరెస్టు

జుక్కల్,ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి):జుక్కల్ మండలం కే కల్లాలి గ్రామం పక్కన గంగమ్మ గుడి వద్ద జూదం ఆడుతున్న వారిని జుక్కల్ ఎస్సై నవీన్ చంద్ర పట్టుకున్నారు.పోలీసులుతెలిపిన వివరాల మేరకు కొందరు యువకులుగుడి వద్దపేకాడుతున్న పేకాట ఆడుతున్నట్లు సమాచారం రాగా సంఘటన స్థలానికి చేరుకొని జూదం ఆడుతున్న వారిని పట్టుకొని అదు పులోకి తీసుకున్నారు.వారివద్ద మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలు, రూ. వెయ్యి నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### దొంగతనం కేసులో నిందితులకు జైలు

ఎల్లారెడ్డిరూరల్, ఆగస్టు19(ఆంధ్రజ్యోతి):దొంగతనం కేసులోఇద్దరు నిందితులకు ఎల్లారెడ్డి కోర్టులో న్యాయమూర్తి 9నెలల జైలుశిక్ష విధించినట్లు ఎస్సై మహేష్ మంగళవారం తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం డిసెంబర్ 11న బత్తుల హరికృష్ణ ద్విచక్రవామానం దొంగిలించారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి కోర్టులో ఉపయోగపత్రం వేయడం జరిగిందన్నారు. దినిని విచారించి సాక్షాధారాలు పరిశీలించి ఎల్లారెడ్డి కోర్టు న్యాయాధికారి సుష్మ నిందితులైనా ఎర్ర అశోక్, దొడ్ల గోపాల్‌కు 9 నెలల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై మహేష్, కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్సై పరమేశ్వర్‌రెడ్డి, సీడీవో వెంకటరమణను జిల్లా ఎస్పీ రాజేస్‌చంద్ర అభినందించారు.

### సైబర్ క్రైమ్‌లో పోగొట్టుకున్న డబ్బుల రికవరీ

కోటగిరి,ఆగస్టు19(ఆంధ్రజ్యోతి):సైబర్ క్రైమ్‌లో పోగొట్టుకున్న డబ్బులను రికవరీ చేసినట్లు కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు.కోటగిరి గ్రామానికి చెందినఏజాజ్ హైమద్ ఖురేషి ఏప్రిల్ 13వ తేదిన అనుమానాస్పద లింక్‌ను ఓపెన్ చేయడంతో అతని బ్యాంక్ అకౌంట్‌ను హ్యాక్ చేసి అతనిఖాతలో ఉన్న నగదును స్వాహచేశారు. సదరువ్యక్తి సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామన్నారు.సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా 5వేల రూపాయల రిఫండ్ చేశామన్నారు.అనుమానస్పద లింక్‌లు, కొత్త నెంబర్‌ల నుండి వచ్చే అనుమానాస్పద అప్లికేషన్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవద్దని సూచించారు. ఎవరైన డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే 1930కి కాల్ చేయడంతో పాటు సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# పుష్కర ఘాట్‌ల వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి



తడపాకల్ నీట మునిగిన హనుమాన్ ఆలయం



నీట మునిగిన వరిపంట



కందకుర్తి వద్ద ఉప్పొంగి ప్రవహిస్తున్న గోదావరి

ఏర్గట్ల/రెంజల్,ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలో పుష్కర ఘాట్‌లైన తడపాకల్, గుమ్మిర్యాల్, దోంచందలో గోధావరిఉధృతంగా ప్రవహిస్తోంది. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గేట్లు తెరవడంతో గోదావరి నదులు నీటితో నిండిపోయి ప్రవ హిస్తుండటంతో తడపాకల్‌లో హనుమాన్ ఆలయం నీట మునిగింది. అధికారులు తీర ప్రాంతాల ప్రజలను గోధా వరికి రాకుండా చర్యలు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోదావరి తీర ప్రాంతాలకు ఎవరు వెల్లకూడదని హెచ్చరికలు జారీ చేశారు. మండలంలోని పలు గ్రామాలలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షంతో సుమారు 1200ఎకరాలలో పంటలు నీట మునిగాయి. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు మునగడంతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండలంలో 680ఎకరాల వరిపంట, 450 ఎకరాల సోయాపంట, బీరపంట, మినుము మొదలైన పంటలు నీట మునిగాయి. పంటనుఏవో సిద్దిరామేశ్వర్ పరిశీలించారు. రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదికను అందజేస్తామని ఏవో సిద్దిరామేశ్వర్ తెలిపారు.

### ఉప్పొంగి ప్రవహించిన గోదావరి

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని కందకుర్తి వద్ద గల గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. మహరాష్ట్రలోని విష్ణుపురి, గైక్వాడ్, బాబ్లీ ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో దిగువన గోదావరిలోకి భారీ స్థాయిలో వరదనీరు వచ్చి చేరడంతో తెలంగాణ, మహరాష్ట్ర ఇరు రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలకు గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో ధర్మాబాద్ వెళ్లే రోడ్డు రాకపోకలు నిలిచిపోయాయి. అటు వైపుగా ప్రయాణాలను నిలిపివేశారు. గోదావరి పరివాహకప్రాంతం గుండా ఎవరు సంచరించకూడదని రాకపోకలను నిలపివేశారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద రోడ్డుపై బారికేడ్లను ఏర్పాటు చేసి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

### నీట మునిగిన పంటలను పరిశీలన

భారీ వర్షాల వల్ల పంటలు నీట మునగడంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూడడంతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అదేశానుసారం మండల కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్ ఆధ్వర్యంలో కందకుర్తి, నీలా గ్రామాలలో నీట మునిగిన వరి, సోయాపంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, మాజీ జడ్పీటీసీ నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలతో పంటలు నీట మునిగిపోవడంతో రైతులకు తీవ్రంగా నష్ట వాటిల్లిందని, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం కందకుర్తి, నీలా గ్రామాలలో నీట మునిగిన పంటలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, మాజీ జడ్పీటీసీ నాగభూషణం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్, సురేందర్ గౌడ్, సీహెచ్ రాములు, అంజయ్య, ధనుంజయ్, గాయస్, మోహన్, నర్సయ్య, లింగం, సురేష్, సాయిలు, నితిన్, కుర్మె శ్రీను, బోగిడి రవి, అసాని అనిల్, కలీం బేగ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ముప్కాల్/భీమ్‌గల్/నవీపేట,ఆగస్టు19 (ఆంధ్రజ్యోతి): వినా యక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్దలతో ప్రశాంత వాతావ రణంలో జరుపుకోవాలని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. మంగళవారం ముప్కాల్ మండల కేం ద్రంలోని ఒక ఫంక్షన్‌హాల్ వినాయక మండప నిర్వాహ కులు, వివిద సంఘ నాయకులు, యువకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వినాయక మండపాలకు ఉత్సవ కమిటి పోలీస్ వారు సూచించిన ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచిం చారు. వినాక చవితి ప్రతిష్ఠాపన సమయంలో నిమజ్జన సమయంఅలో ఎటువంటి డీజేలకు అనుమతి లేదని సూచించారు. 11 రోజులు ఉత్సవాలను భక్తి శ్రద్దలతో నిర్వహించి 9, 11 రోజులలోనే గణపతి నిమజ్జనాలు చేయాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్



మాట్లాడుతున్న ఏసీపీ

రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై రజనీకాంత్, తహీసీల్దార్, ఎంపీడీవో గంగాధర్, ఎంపీవో గౌస్ మోయినోద్దిన్, వివిద సంఘ సభ్యులు పాల్గొన్నారు. 27న జరిగే వినాయక చవితి పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ పొన్నం సత్యనారాయణ గౌడ్ సూచించారు.

నవీపేటలో రాబోయే గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఉత్సవ కమిటీ నిర్వాహకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ మండపాలలో కరెంట్ సౌకర్యం కొరకు దరఖాస్తు చేసుకోవాలని, శోభాయాత్రలో డీజే సౌండ్ సిస్టంను వాడకూడదని సూచించారు. శోభాయాత్ర వెళ్లే మార్గంలో వీధి దీపాల ఏర్పాటుతో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేయించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్‌ఐ తిరుపతి, తహసీల్దార్ వెంకట రమణ, ఎంపీడీవో నాగనాథ్, ట్రాన్స్‌కో ఏఈలు ఆనంద్ కుమార్, శ్రీనివాస్, వీడీసీ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

### మహిళా సంఘాలలో చేరాలని ఐకేపీ వినూత్న ప్రచారం

వేల్పూర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాలలో ప్రతీ ఒక్క మహిళ చేరాలంటు ఐకేపీ ఆధ్వర్యంలో మంగళవారం వినూత్న ప్రచారం నిర్వహించారు. మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని ఐకేపీ సీసీ ఏడెల్లి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వివోఏలు అన్నపూర్ణ, మాధురి, లావణ్య, కావ్య, మానస, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### కేజీబీవీలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవీపేట/కోటగిరి,ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోకన్‌పల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టు భర్తీకి తాత్కాలిక పద్దతిన నియామకానికై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారిణి కవిత తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న పీజీసీఆర్‌టీ(సివిల్స్ సబ్జెక్టు) పోస్టులో చేరడానికి పీజీ బీఈడీతో పాటు టెట్‌లో ఉత్తీర్ణత సాధించిన మహిళ అభ్యర్థులు ఈ నెల 22లోగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారిణి కోరారు. కోటగిరిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో భౌతిక శాస్త్రం బోధించేందుకు అతిథి ఉపాధ్యాయురాలి నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ఇన్‌చార్జి సవిత రాణి తెలిపారు. 6 నుండి 10వ తరగతి వరకు భౌతిక శాస్త్రం బోధించేందుకు బీఎస్సీ బీఈడీ(మ్యాథ్, ఫిజిక్స్) సబ్జెక్టు కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 25వ తేదిలోపు దరఖాస్తులను కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అందజేయాలన్నారు.

### డ్రంకెన్‌డ్రైవ్‌లో ఒకరి ఒక రోజు జైలు

కామారెడ్డిటౌన్,ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): కామారెడ్డిపట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్ టెస్టులో పట్టుబడిన ఓ వ్యక్తికి సెకండ్ క్లాస్ న్యాయాధికారి చంద్రశేఖర్ ఒకరోజు కమ్యూనిటీ సర్వీస్‌శిక్ష, రూ.1000 జరిమానా విధించినట్లు సీఐ నరహరి తెలిపారు. దీంతో నిజాంసాగర్ రోడ్డులో సదరు వ్యక్తి తాను మద్యం తాగి వాహనం నడిపినందుకు కోర్టు ఒకరోజు శిక్ష విధించిందన్నారు. సీఐ మద్యం తాగి నడపరాదన్నారు.

### హత్యకేసులో ఒకరికి జీవితఖైదు

● రూ.4 వేల జరిమానా : ఎస్‌పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డిటౌన్/నిజామాబాద్‌లీగల్,ఆగస్టు19(ఆంధ్రజ్యోతి):అభరణాలకోసం వృద్దురాలిని హత్యచేసిన కేసులో నిందితునికి జీవితఖైదుతో పాటు రూ.4 వేల జరిమానా విధించి నట్లు ఎస్పీరాజేష్ చంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిచ్కుంద గ్రామానికి చెందిన గోనెకా శవ్వను 2024 సెప్టెంబరు 24 న గుడి లింగం హత్యచేసి ఆమె మెడలో,చెవికి ఉన్న బంగారుఅభరణాలు దొంగిలించుకుని పోయాడని తెలిపారు.దీంతో మృతురాలి కొడుకు బాలయ్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని కోర్టులో అభియోగపత్రం వేయడంతో సాక్షులను విచారించిన కోర్టు లింగంకు జీవితఖైదు,జరిమానా విధించినట్లు తెలిపారు.

● అన్నపై దాడిచేసిన తమ్మునికి రెండేళ్ల జైలుశిక్ష

అన్నపైదాడిచేసిన తమ్మునికి రెండేళ్ల జైలు శిక్ష,రూ.2 వేల జరిమానా పడినట్లు ఎస్‌పీ రాజేష్‌చంద్రతెలిపారు. బిచ్కుంద మండలం గుండెనెమలికి చెందిన కుంటిరాములును 2015 మార్చి 13 న తమ్ముడు గుల్లకంటి పాపాబోయి పాత కక్ష్యలతో హత్యయత్నానికి ప్రయత్నించగా తీవ్రగాయాపడ్డాడు.రాములు ఇచ్చిన ఫిర్యాదుమేరకు విచారణ ప్రారంభించికోర్టులో అభియోగపత్రం సమర్పించగా న్యాయాధికారిశిక్ష ఖరారుచేశారన్నారు.

### ఇద్దరు నిందితుల అరెస్టు

సుభాష్‌నగర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): జల్సాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి తెలిపారు. నగరంలోని 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నగరంలోని బాబాసాహెబ్ పహడ్‌లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న షేక్ ఇలియాస్, షేక్ సమీర్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా వారు చేసిన దొంగతనాలను ఒప్పుకున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో దొంగిలించిన బైకులను స్వాధీనం చేసుకునట్లు తెలిపారు. వీటి విలువ సుమారు 6లక్షల వరకు ఉంటుందని తెలిపారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దొంగతనం కేసును చేధించడంలో ప్రతిభను కనబర్చిన ఎస్సై గంగాధర్, సీఐ శ్రీనివాస్, సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ సురేష్‌లను అభినందించారు.

### అదుపుతప్పి రోడ్డు కిందకు దిగిన బస్సు

● తృటిలో తప్పిన ప్రమాదం

గాంధారి, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): గాంధారి మండలంలోని కామారెడ్డి- బాన్సువాడ ప్రధాన రహదారి పక్కన ఆర్టీసీ బస్సు మంగళవారం ప్రమాదవశాత్తు అదుపు తప్పి రోడ్డుకు కిందకు దిగింది. గాంధారి మండలంలోని సీతాయిపల్లి వద్దకు రాఘనే బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు కిందకు వెళ్లడంతో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి బస్సును యథావిధిగా రోడ్డుపైకి తేవడంతో పెద్దప్రమాదం తప్పింది. దింతో ప్రయాణీకులు ఒక్కసారి ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. ఈ సందర్భంగా డ్రైవర్‌ను ప్రయాణీకులు అభినందించారు.

### పోగొట్టున్న సెల్ ఫోన్‌లు అప్పగింత

ఏర్గట్ల, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మండల పరిధి గ్రామాల్లో సెల్‌ఫోన్ పోయిందని ఏర్గట్ల స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వారికి సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్‌చేసి ఐదు సెల్‌ఫోన్‌లను ఎవరికి వారికి అప్పజెప్పడం జరిగిందని ఏర్గట్ల ఎస్సై పడాల రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈఐఆర్ ఆపరేటర్ కానిస్టేబుల్ రఘువీర్ గౌడ్ పాల్గొన్నారు.

### ప్రతీ పాఠశాల నుంచి ఐదు నామినేషన్‌లను అప్‌లోడ్ చేయాలి

బోధన్,ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని డిప్యూటీ డీఈవో కార్యాలయంలో మంగళవారం బోధన్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు జిల్లా సైన్స్ అధికారి కిషన్ ఇన్‌స్పైర్ అవార్డు నామినేషన్లపై అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈసందర్భంగా బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య మాట్లాడుతూ ఇన్‌స్పైర్ అవార్డ్ నామినేషన్ జూన్ 15న ప్రారంభమైందని సెప్టెంబర్ 17వరకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీసీ ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్, సీఆర్‌పీలు, బోధన్ మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### బోధన్ వాసికి గ్లోబల్ ఐకాన్ అవార్డు

బోధన్,ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణానికి చెందిన డాక్టర్ యోగిరాజ్ వైద్యకు గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు మంగళవారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ లెజిస్ట్రేటివ్ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండప్రకాష్, రాష్ట్ర మంత్రి వివేకానంద్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజ్ నారాయణలతో ప్రముఖులు తదితరులు హజరయ్యారు.

### పీఆర్టీయూ మహాధర్నా పోస్టర్‌ల ఆవిష్కరణ

ఏర్గట్ల/రుద్రూరు/కోటగిరి ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో సోమవారం పిఆర్టీయూ మహాధర్న పోస్టర్‌లను మండలాధ్యక్షుడు కృష్ణప్రసాద్ ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గటాడి భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేంధర్, జిల్లా కార్యదర్శి సాదుల గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రుద్రూరు పీఆర్‌టీయూ అధ్యక్షులు విఠల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ దస్తగిరి, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రకాష్, రమేష్, శిరీష, రాములు తదితరులు పాల్గొన్నారు. కోటగిరి ఎంఈవో శ్రీనివాస్ రావు, పీఆర్‌టీయూ నాయకులు ఉదయ్ చందర్, గంగారాజు, శానం సాయిలు, సుధీర్, రాములమ్మ, పార్వతి, అర్షద్ హూస్సేన్, రవీందర్, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

ఆర్మూర్‌టౌన్,ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఉత్తమ ఫోటో గ్రాఫర్లను ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా ఉత్తమ ఫోటో గ్రాఫర్లయిక కౌటిక విజయ్, ఆకృతి రాములును పట్టుశాలువతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ అధ్యక్షుడు ఆకుల రాజు, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి దాసరి గోపికృష్ణ, సభ్యులు దాచపల్లిసంతోష్, నసీరుద్దిన్, బాలాజీ, పాల్గొన్నారు.

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో:** పట్టణంలోని లయన్స్ క్లబ్ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటో గ్రఫీని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ప్రముఖ ఫోటో గ్రా ఫర్ రాజేష్‌ను పట్టుశాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆ ర్మూర్ అధ్యక్షుడుమ్యాకశ్రీకాంత్,కోశాధికారి,జోన్ చైర్మన్‌పృధ్వీరాజ్, అంబలతిరుపతి, పాల్గొన్నారు.

### ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని చెల్లించాలి

సాలూర,ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): అకాల వర్షాల వలన పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారాన్ని చెల్లించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో సాలూర మండల బీజేపీ అధ్యక్షుడు రావుబా గంగాధర్, నాయకులు కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

### రైతు నేస్తంలో రైతులు

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో హరికృష్ణ, ఏఈవో అనూష, రైతులు పాల్గొన్నారు.

### పంట నష్టపోకుండా జాగ్రత్తలు పాటించాలి

సాలూర,ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): అకాల వర్షాల కారణంగా నీట మునిగిఆన పంటలు నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సాలూర మండల వ్యవసాయ అధికారి శ్వేత సూచించారు.ఈ కార్యక్రమంలో సాలూర పీఏసీఎస్ చైర్మన్ అల్లె జనార్థన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

### తడి పొడి చెత్తపై అవగాహన

ఆర్మూర్ టౌన్,ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని 19, 34 వార్డులలో మున్సిపల్ అధికారులు తడి పొడి చెత్తపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, వార్డు ఆఫీసర్ మహేష్‌బాబు, వీణ, సానిటరీ జవాన్లు పాల్గొన్నారు

### ఎండు గంజాయి స్వాధీనం ఒకరి అరెస్టు

సుభాష్‌నగర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ఎండు గంజాయి రవాణా చేస్తున్నారన్న పక్కా సమాచారంతో సయ్యద్ వాసీమ్‌ను అరెస్టు చేసి 100 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ స్వప్న తెలిపారు. నగరంలోని సారంగపూర్ హెచ్‌పీ పెట్రోల్‌బంక్ వద్ద ఆటోలో గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్నారన్న సమాచారంతో సోదాలు నిర్వహించగా సయ్యద్ వాసీమ్‌ను తనిఖీ చేయగా 100 గ్రాముల ఎండు గంజాయి ఆటోలో దొరికిందని తెలిపారు. ఎక్కడైనా గంజాయి రవాణా, అమ్మడం లాంటి జరిగినట్లయితే 8712658970 నెంబర్‌కు సంప్రదించాలన్నారు. ఈ దాడుల్లో ఎస్సై రాంకుమార్, హమీద్, విష్ణు, అవినాశ్, భోజన్న, తదితరులు ఉన్నారు.

### ఆలూర్ సొసైటీని తనిఖీ



స్టాక్ రిజిష్టర్‌లను తనిఖీ చేస్తున్న డీసీవో

ఆర్మూర్,ఆగస్టు19(ఆంధ్రజ్యోతి):ఆలూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మంగళవారం జిల్లా సహకార అధికారి శ్రీనివాస్‌రావుతనిఖీ చేశారు.గోదాంలో యూరియా నిల్వలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో సంఘం వైస్‌చైర్మన్ చేపూర్ రాజేశ్వర్, సీఈవో మల్లేష్ సిబ్బంది పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆలూర్,ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండలంలోని దేగాం గ్రామంలో ఉన్న ప్రాథమిక వైద్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అయేషా ఫిర్ధోస్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసి వర్షాలు కొంచెం తగ్గుముఖం పట్టినందున వ్యాధులుడెంగీ,మలేరియా,ఫ్లూలాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.కాబట్టి ప్రజలు ప్రతీఒక్కరుతమ యొక్కఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీరు నిల్వ ఉండకుండా తగుజాగ్రత్తలు తీసుకోవా లన్నారు. జ్వరము,జలుబు వంటి లక్షలు ఉన్న వెంటనే కేంద్రాన్నిసంప్రదించాలని సూచించారు.

### 108 వాహనం తనిఖీ

కోటగిరి,ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండల కేంద్రంలో 108 వాహనాన్ని మండల వైద్యాధికారి అలీమొద్దీన్ తనిఖీ చేశారు. 108 వాహనంలోని పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరు, అంబులెన్స్‌లో అత్యవసర మందులు, పరికరాలు, ఆక్సిజన్ సిలిండర్లను పరిశీలించారు. 108 సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సావిత్రి, సుజాత, 108 సిబ్బంది నాగరాణి, అనిల్ తదితరులు ఉన్నారు.

### షీ టీంకు సమాచారం ఇవ్వాలి

ఆర్మూర్,ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన, ఇవ్ టీజింగ్ చేసినా షీ టీంకు సమాచారం ఇవ్వాలని సబ్ డివిజనల్ షీ టీం సిబ్బంది విగ్నేష్, సుమతి సూచించారు.ఈవ్ టీజింగ్‌కు గురయ్యేవారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు. బాధితులు 8712659795, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలనిసూచించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

### ఎస్సారెస్పీ నూతన ఎస్ఈకి సత్కారం

మెండోర,ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): శ్రీరాం సాగర్‌ప్రాజెక్టు నీటి పారుదల శాఖ ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించిన జగదీశ్ కు తోటి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఈఈ చక్రపాణి, డిఈఈ, గణేష్, ఏఈఈ రవి, తదితరులు పాల్గొన్నారు.

### రైల్వే ఉద్యోగికి అవార్డు

వేల్పూర్,ఆగస్టు19 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం జాన్కంపేట గ్రామానికి చెందిన తలారీ సంజీవయ్య ఉత్తమ రైల్వే ఉద్యోగిగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్ర మంలో రైల్వే అధికారుల శ్రీనివాస్, యాద య్య, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

### సీబీఎస్ఈ పాఠమైంది తండా యువకుడి కవిత

జక్రాన్‌పల్లి,ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం వివేక్ నగర్‌తండాకు చెందిన రమేష్ కార్తీక్‌నాయక్ రాసిన కవిత పాఠమైంది. ఆయన రచించిన చక్‌మక్ (చెకుముకిరాయి) ఆంగ్ల కవిత సంపుటిలోని దిరోస్‌ల్యాండ్ కవితా ను సీబీఎస్ఈ బోర్డు ఈఏడాది 8వ తరగతి ఆంగ్ల సెలబస్‌లో ఆరవ పాఠ్యంశంగా చేరుస్తూ మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. దిరోజ్ ల్యాండ్ కవితా, బంజారా తెగుకు చెందిన తల్లికొడుకుల జీవన ప్రయాణ ఇతివృత్తంతో సాగుతోంది.తల్లి చెప్పిన వినకుండా ఒక రోజు వారు పనిచేసే తోటకు బాలుడు బయల్దేరు తాడు.గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవ సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ప్రవీణ్ మహరాజ్

బోధన్,ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవ సంఘం సమాఖ్య ఉపాధ్యక్షులుగా, సహాయ కార్యదర్శిగా, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కార్యవర్గాన్ని మంగళవారం ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. బోధన్ పట్టణానికి చెందిన ప్రవీణ్ మహరాజ్‌ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా, జిల్లా కేంద్రానికి చెందిన న్యాయవాది ప్రవీణ్ దేశ్ పాండే ఉపాధ్యక్షుడిగా నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రామేశ్వర్ రావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వనంపల్లి జగన్మోహన్ శర్మలతో వివిధ జిల్లాల బ్రాహ్మణలు పాల్గొన్నారు.


### తిరుమల శ్రీవారి దర్శనం



శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

వేల్పూర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే సతీమణి నీరజాతో పాటు వారి కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి కొనసాగుతున్న నీటి విడుదల



## నిజాంసాగర్‌కు ఎగువ నుంచి
# 80వేల క్యూసెక్కుల వరద

» అండర్ ట్రయల్‌లో 20 వరద గేట్లు

» అత్యవసరాన్ని బట్టి 20 వరద గేట్లను ఎత్తివేస్తాం: చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు

నిజాంసాగర్, ఆగస్టు19 (ఆంధ్రజ్యోతి): మంజీరా వెంట వరద ఉధృతంగా వస్తోంది. నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లని నీటిపారుదల శాఖ అధికారులు మంగళవారం కొనసాగిస్తున్నారు. ఎగువప్రాంతాల నుంచి 80వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో ఎనిమిది గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 1405 అడుగులకు 1403 అడుగుల సామర్థ్యం చేస్తున్నారు. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో 15.943 టీఎంసీల నీటినిల్వలు ఉంచుతూ ఎగువ నుంచి వచ్చే నీటిని విడుదల చేస్తున్నట్లు జిల్లా నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్‌రావు తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిండుకుండలా దర్శనమిస్తోంది. నిజాంసాగర్ మూడు రోజులుగా కొనసాగుతూ ఉండటంతో వరద నీటిని ఆస్వాదించడానికి సందర్శకులు తండోపతండాలుగా వస్తున్నారు. సందర్శకులని ఉదయం, సాయంత్రం అనుమతి ఇస్తుండటంతో సందర్శకులు నిరాశకు లోనవుతున్నారు. డ్యామ్‌పైన సందర్శకులను పోలీసులు నిషేధించారు. సుల్తాన్ నగర్ గవర్నమెంట్ ఉన్నత పాఠశాల రహదారులను మూసివేశారు. కేవలం కాలినడకన వెళ్లి గుల్లస్తి మెయిన్ గేటు వద్ద నుంచి నిజాంసాగర్ వరద నీటిని తిలకించేందుకు అనుమతినిచ్చారు తప్ప గేట్ల వద్దకు వెళ్లేందుకు నిరాకరించారు. డ్యామ్‌పైకి సందర్శకులను నిషేధించడంతో సందర్శకులు అనేక పాట్లు పడుతున్నారు.

### ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరా

బీర్కూర్: గత నాలుగు రోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు నిండుగా పారుతున్నాయి. నిజాం సాగర్ ప్రాజెక్టు వరద గేట్లను ఎత్తడంతో మంజీరానది ఉధృతంగా ప్రవహిస్తోంది. మొన్నటివరకు ఇసుక దెబ్బలతో కళావిహీనంగా కనిపించిన నది వరద నీరు వచ్చి చేరుతుండడంతో ఒక్కసారిగా జలకలను సంతరించుకుంది. సాగర్‌గేట్లు ఎత్తడం, వాగులు వంకల నుంచి వచ్చి చేరుతున్న వరద నీటితో మంజీరానది నిండుగా ప్రవహిస్తోంది. ఇదిలా ఉండగా మంజీరా నదివైపు రైతులు, చేపల వేటకు వెళ్లేజాలర్లు, పశువులు, గొర్రెల కాపర్లు వెళ్లకూడదని పోలీసులు సూచించారు.

### ఉమ్మెడ గోదావరి పెరిగిన వరద ఉధృతి

నందిపేట: ఉమ్మెడ వద్ద గోదావరి నది వరద మరింత పెరిగింది. రెండురోజుల కిందట లక్షా50వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా మంగళవారం మూడున్నర లక్షల క్యూసెక్కులకు ఇన్‌ఫ్లో పెరిగింది. దీంతో గోదావరి నది ఒడ్డునఉన్న శ్రీఉమామహేశ్వర ఆలయ సముదాయం సగ భాగానికి మునిగింది. నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం ఉమ్మెడ, నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం పంచగుడి శివారుల మధ్యలో ఉన్న గోదావరి నదిపై నిర్మించిన వంతెనను తాకుతున్నట్లు వరద నీరు కనిపిస్తోంది. మహారాష్ట్రలో కురుస్తున్న భారీవర్షాల కారణంగా విష్ణుపురి, బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసిన విషయం తెలిసిందే. ఆ ప్రాజెక్టుల నీరు దిగువకు ప్రవహించడంతో ఉమ్మెడ తీరంలో ఉన్న గోదావరి నదిలో వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. వంతెనపై ప్రయాణీకులు ముఖ్యంగా యువత సెల్ఫీలు దిగుతున్నారు. గాలాలతో చేపలు పడుతున్నారు. వరదల కారణంగా ఉమ్మెడ - పంచగుడి బ్రిడ్జిపై పర్యాటకుల సందడి ఎక్కువైంది.



బీర్కూర్‌లో మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తున్న దృశ్యం



ఉమామహేశ్వర ఆలయం సగానికి చేరిన వరద నీరు

## వ్యవసాయంలో
# ఆధునిక పద్ధతులు

» డ్రోన్ ద్వారా రసాయన ఎరువుల పిచికారీ

» కూలీల కొరతను అధిగమిస్తున్న రైతులు

ధర్పల్లి, ఆగస్టు19 (ఆంధ్రజ్యోతి): రైతులు ఆధునిక వ్యవసాయంపై దృష్టిసారిస్తున్నారు. మందుల పిచికారీ డ్రోన్‌ల సహాయంతో చేస్తూ ఆర్థికభారం పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కూలీల కొరత కారణంగా రైతులు వ్యవసాయ పద్ధతులను యాంతీకరణ ద్వారా చేస్తూ దిగుబడితో పాటు ఆర్థిక భారం పడకుండా చూసుకుంటున్నారు. ఒకప్పుడు డ్రోన్‌లను సిటీలో నిఘా సంస్థకు మాత్రమే వాడుతుండేవి. మారుతున్న సాంకేతిక విప్లవంతో డ్రోన్‌లు రైతులకు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం అన్ని రంగాల్లో డ్రోన్‌ల వాడకం విరివిగా జరుగుతుండగా వ్యవసాయంలో వాటి వాడకం పెరిగిపోయింది. పల్లెల్లో సైతం రైతులు డ్రోన్‌లతో వ్యవసాయం చేస్తూ పనిభారం తగ్గించుకుంటున్నారు. రైతులు పంటలకు సకాలంలో ఎరువులు వేయడం, పురుగు మందులు చల్లడం లాంటి పనులు చేయడానికి కూలీలపైనే ఆధారపడి వచ్చేది. కూలీలు రాని సమయంలో రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొనేది. డ్రోన్‌ల రాకతో రైతులు కూలీల కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేకుండాపోయింది. ప్రతీ పల్లెల్లో డ్రోన్ వ్యవస్థ విస్తరించడంలో యువకులు అటువైపు దృష్టిసారించి డ్రోన్‌లను కొనుగోలు చేసి అద్దెకు నడుపుతున్నారు. ఇది జీవనోపాధిగా మారింది. ఎకరానికి రూ.500 చొప్పున తీసుకొని కేవలం 5 నిమిషాల్లో ఎకరం భూమిలో పురుగుల మందు పిచికారి చేయిస్తున్నారు. ఈ విధానంలో ఎరువులైనా, క్రిమిసంహారక మందులైనా పంట పొలాల్లో తమ పాలల్లో డ్రోన్ పిచికారీ చేస్తుంది. ఇదే కూలీలతో చేయిస్తే ఒక చోట ఎక్కువగా, మరోచోట తక్కువగా పడటంతో రైతులకు కొంతమేర పంటనష్టం జరుగుతుండేది. డ్రోన్ విధానంతో సమయం ఆదా కావడంతోపాటు తమ పాలలో పిచికారీ చేయడంతో పాటు రైతులకు ఆర్థిక భారం తగ్గుతోంది. డ్రోన్ వినియోగంతో రైతులకు కూలీల సమస్య తీరడంతో పాటు ఖర్చులు తగ్గుతున్నాయి. డ్రోన్‌లు పంటలను పర్యవేక్షించడానికి సైతం వినియోగిస్తున్నారు. రాబోయే రోజుల్లో రైతులు కూలీల పని లేకుండా ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు.



రైతులు మందుల పిచికారీకి ఉపయోగిస్తున్న డ్రోన్

### జాగ్రత్తలను పాటిస్తే చాలా మంచిది



● రంజిత్‌రెడ్డి, రైతు, ఆర్మూర్

డ్రోన్ ద్వారా రసాయన ఎరువులు పిచికారీ చేయడం ఎంతో లాభదాయకం. అదే సమయంలో క్రిమిసంహారక ఎరువులను డ్రోన్ ద్వారా పిచికారీ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేనిపక్షంలో పిచికారీ చేసేటప్పుడు పక్క పంటలోకి వెళితే ఆ రైతుకు నష్టం జరుగుతుంది. డ్రోన్ ద్వారా ఎరువుల పిచికారీ రైతులు జాగ్రత్తలు తీసుకుంటే లాభదాయకమే. కూలీల కొరతతో పాటు ఆర్థికభారం తగ్గనుంది.

### స్వయం ఉపాధి పొందుతున్నా..



● రఘు, డ్రోన్ నిర్వాహకుడు

గల్ఫ్ వెళ్లడం ఇష్టంలేక స్వయం ఉపాధి పొందాలనే ఆలోచనతో రూ.5లక్షలు వెచ్చించి డ్రోన్‌ను కొనుగోలు చేశాను. ధర్పల్లి, సిరికొండ, ఇందల్వాయి మండలాల రైతులకు డ్రోన్ ద్వారా క్రిమి సంహారక ఎరువులను పిచికారీ చేస్తున్నారు. రోజుకు 10 నుంచి 20 ఎకరాల పంట పొలాలకు పిచికారీ చేస్తున్నాను. దీని ద్వారా నేను స్వయం ఉపాధి పొందడంతో పాటు కుటుంబాన్ని పోషిస్తున్నాను.

# మంజీరా నది బ్రిడ్జిపై నిలిచిన రాకపోకలు



రహదారిపై పారుతున్న వరదను పరిశీలిస్తున్న అధికారులు

బీర్కూర్, ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. బీర్కూర్ గ్రామ శివారులోని గైపీర్ల వాగు పొంగి పొర్లడంతో మంజీరా నది వైపు వెళ్లే రహదారిపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో పోలీసులు ఈ రహదారిపై రాకపోకలను నిలిపివేశారు. బిచ్కుంద, దెగ్లూర్, కుర్లా వైపు నుంచి బీర్కూర్‌వైపు వచ్చేవారు, బీర్కూర్ నుంచి అటువైపు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాకపోకలు చేయకుండా పోలీసులు రెండువైపులా భారీ బందోబస్తును ఏర్పాటుచేశారు. వందలాది మంది ప్రయాణికులు వరద ఉధృతి కారణంగా వెనుతిరిగి వెళ్లిపోయారు.

## ఏకో టూరిజం పనులను
# ఏడాది లోగా పూర్తిచేస్తాం

» కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నీటిని పరిశీలిస్తున్న కలెక్టర్

నిజాంసాగర్/మహ్మద్‌నగర్ ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్‌లో ఏకో టూరిజం పనులను ఏడాదిలోగా పూర్తి చేస్తామని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. మంగళవారం నిజాంసాగర్ ప్రాజెక్టును ఆయన సందర్శించారు. నిజాంసాగర్‌లోనికి ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద నీటిని వరద గేట్ల నీటి విడుదలను అధికారులను అడిగి తెలుసుకుని నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంసాగర్ పరిసరాల ప్రాంతంలోని గోల్ బంగ్లా వద్ద ఏర్పాటు చేయనున్న ఏకో టూరిజం ఏర్పాటు కోసం రూ.10కోట్లు మంజూరయ్యాయని, 12.20 ఎకరాల స్థలంలో అన్ని రంగులతో కూడిన ఏకో టూరిజం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. నిజాంసాగర్ పార్టీలోకి ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుందని వరద గేట్ల ద్వారా మంజీరా నదిలోనికి నీటిని విడుదల చేస్తున్నారని రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున ఎలాంటి వ్యాధులు సోకకుండా వైద్యారోగ్యశాఖ చర్యలు చేపట్టాలని అన్నారు. ఇరిగేషన్ రెవెన్యూ శాఖ వరద నీటి పట్ల ఎప్పటికప్పుడు సమీక్ష జరపాలని అన్నారు. ఆయనవెంట నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి, నీటిపారుదల శాఖ సొలొమోన్, జిల్లావ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారిని సరళదేవి, తహసీల్దార్ బిక్షపతి, ఎంపీడీవో గంగాధర్ తదితరులు ఉన్నారు.

### డ్రోన్ వినియోగంపై రైతులను అవగాహన కల్పించాలి

రైతులకు క్రిమిసంహారక మందును పిచికారీచేసే డ్రోన్ యంత్రంపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. మంగళవారం అచ్చంపేట విండో పరిధిలోని నర్సింగరావుపల్లి రసాయనిక ఎరువుల గోదామును ఆయన తనిఖీ చేశారు. మందుల కోసం వేచి ఉన్న రైతులతో మందుల వాడకంపై అడిగి తెలుసుకున్నారు. నానో ఎరువుల వాడకంపై రైతులకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మోహన్‌రెడ్డి ఆదేశించారు. గోదాంలో ఎరువులు విక్రయించే విండో సేల్స్ నందు తప్పకుండా బయోమెట్రిక్ ద్వారానే సూచించారు. ఆయనవెంట సబ్ కలెక్టర్ కిరణ్మయి, విండో అధ్యక్షుడు నరసింహారెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఉషా, తదితరులున్నారు.



రైల్వే స్టేషన్‌కు వెళ్లే రోడ్డుపై గుంతలు

# గుంతలమయంగా రోడ్లు

» అధ్వానంగా ఆర్మూర్‌లోని పలు కాలనీవాసులు

» అవస్థలు పడుతున్న వాహనదారులు

ఆర్మూర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని శివారు కాలనీలో కాలనీవాసులకు ఇబ్బందులు తప్పడంలేదు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై గుంతలు తేలి బురద, నీరుతో ప్రమాదకరంగా మారాయి. పెర్కిట్, మామిడిపల్లి, కొటార్మూర్ గ్రామాలు ఆర్మూర్ మున్సిపల్‌లో విలీనమైనవారి ఇక్కట్లు తొలగడం లేదు. అభివృద్ధి ఎక్కడవేసి గొంగడి అక్కడే అన్నచందంగా తయారైంది. 2018లో ఆర్మూర్ మునిసిపాలిటీలో మామిడిపల్లి, పెర్కిట్, కొటార్మూర్ గ్రామాలు విలీనమయ్యాయి. అయితే మునిసిపల్ పనులు కొంతమేర పెరిగడం తప్పితే ఆశించినస్థాయిలో అభివృద్ధి జరుగలేదు. ఆర్మూర్ పట్టణం, పాత జాతీయ రహదారిపై కొంతవరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినా కానీ శివారుకాలనీలో అభివృద్ధికి నోచుకోవడం లేదు. పెర్కిట్ గురడిరెడ్డి సంఘం ముందు నుంచి హౌజింగ్ బోర్డు మీదుగా జిరాయత్‌నగర్ వరకు బీటీ రోడ్డు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెర్కిట్ సొసైటీ వరకే రోడ్డువేసి అసంపూర్తిగా ఉంచారు. నిర్మాణం పూర్తయితే పెర్కిట్, మంథని, దేగాం గ్రామస్తులకు బాల్కొండ, నిర్మల్, మెట్‌పల్లి వైపు వెళ్లడానికి దగ్గరవుతుంది. బీటీరోడ్డు వేయకపోవడంతో మట్టిరోడ్డు పై గుంతలుపడి వాహనాలకు ఇబ్బందిగా మారింది.

### అస్తవ్యస్తంగా రోడ్లు, డ్రెయినేజీలు

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాలలో శివారు కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు అధ్వానంగా తయారయ్యాయి. వర్షాలకు మట్టి రోడ్లపై గుంతలు పడి నీరునిలిచి కాలనీవాసుల రాకపోకలు అసౌకర్యంగా మారింది. మామిడిపల్లి శివారులోని సరస్వతినగర్, ఆదర్శనగర్, శ్రీరామకాలనీ, యోగేశ్వర కాలనీ, పెర్కిట్ శివారులోని తిరుమల కాలనీ, శ్రీనివాసనగర్, విద్యానగర్ కాలనీలతోపాటు పలుప్రాంతాల్లో రోడ్లు అధ్వారంగా తయారయ్యాయి. డ్రెయినేజీలు కూడా లేకపోవడంతో మురికినీరు ఇళ్లు, ఖాళీప్లాట్లలో నిలిచి అసౌకర్యంగా మారింది. దీనికి తోడు పందుల బెడద ఎక్కువవుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి పన్నులు వసూలుపై ఉన్న శ్రద్ధ సౌకర్యాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులకు లేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి రోడ్లు, డ్రైనేజీలు సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



శ్రీరామకాలనీలోని రోడ్డు ఇలా..



సరస్వతినగర్ రోడ్డు ఇలా..

## భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

» సబ్‌కలెక్టర్ వికాస్ మహతో

ఎడపల్లి, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని బోదన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం సబ్ కలెక్టర్ వికాస్ మహతో సందర్శించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకుని, భూసమస్యలపై వచ్చిన పలు ఫిర్యాదులను ఆన్లైన్‌లో పొందుపరిచిన విధానాన్ని పరిశీలించారు. మండలంలో ఎలాంటి భూ సమస్యలు లేకుండా చూడాలన్నారు. తహసీల్దార్ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మిగతా వాటిని ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయనవెంట ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి ఉన్నారు.



ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

# చిరకాల గుర్తులను ఉంచేది ఫొటోగ్రాఫర్‌లే

కామారెడ్డిటౌన్, ఆగస్టు19 (ఆంధ్ర జ్యోతి): చిన్నప్పుడు ఎప్పుడో దిగిన ఫొటోలను భవిష్యత్తు తరాలకు చూపే లా చిరకాల గుర్తులను ఉంచేది ఫొటో గ్రాఫర్‌లేనని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్‌నాయక్ అన్నారు. మం గళవారం కామారెడ్డి జిల్లాకేంద్రంలోని ఆర్కే కళాశాలలో రోటరీక్లబ్ ఆఫ్ కా మారెడ్డి ఆధ్వర్యంలో వరల్డ్ ఫొటోగ్రఫీ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటో గ్రఫీ అనేది జీవితాన్ని చిత్రీ కరించే ఒక సృజనాత్మక మాధ్యమమని, చారిత్రాత్మక ఘటనల నుంచి వ్యక్తిగత క్షణాల వరకు ఫొటో మన జ్ఞాపకా లను పదిలంగా ఉంచుతాయని అన్నా రు. అన ంతరం జిల్లావ్యాప్తంగా 30 మంది ప్రముఖ ఫొటోగ్రాఫర్లను ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫొటోగ్రఫీ అధ్యక్షుడు శ్రీనివాస్, రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షుడు శంకర్, కార్యదర్శి కృష్ణహరి, కోశాధికారి వెంకటరమణ, బాల్‌రాజు, ధనుంజయ్, సుధాకర్, దత్తాత్రి, నవీన్, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరిపై మమకారం.. అభివృద్ధికి సహకారం

» ప్రభుత్వ పాఠశాలలకు రూ.లక్షల్లో విరాళం

» రూ.16లక్షలతో లైబ్రరీ, కంప్యూటర్ అండ్ సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమిపూజ

నందిపేట, ఆగస్టు19 (ఆంధ్రజ్యోతి): తమ ఊరికి ఏదైనా మంచి చేయాలని వారు తపించారు.. తాము చదువుకోలేకపోయినా.. కనీసం ఊళ్లో ఉన్న పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని ఆ పాఠశాల విద్యార్థులకు కావాల్సిన వస్తువులు, పరికరాలు సమకూర్చారు విదేశాల్లో స్థిరపడ్డ కాసుగంటి కుటుంబం సభ్యులు. నందిపేట మండలం బాద్గుణ గ్రామానికి కాసుగంటి కుటుంబం సభ్యులు విదేశాల్లో స్థిరపడ్డారు. తాము పుట్టిన ఊరికి మంచి చేయాలని గ్రామంలోని పిల్లల చదువుకు సహాయ పడుతున్నారు. స్వర్గీయ కాసుగంటి ఆనంద్‌రావు పేరిట సుమారు రూ.16లక్షలతో లైబ్రరీ, కంప్యూటర్ అండ్ సైన్స్ ల్యాబ్ నిర్మాణంకు పూనుకున్నారు. భూమి పూజ సైతంచేశారు. ఇటీవల జరిగిన 79వ స్వాతంత్రీయ దినోత్సవ వేడుకల్లో రూ.6లక్షల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోజన్నకు అందజేశారు. నిర్మాణం జరిగినా కొద్ది మిగతా రూపాయాలు అందజేస్తామని గ్రామస్తుల ముందు ప్రకటించారు. ఇది వరకే జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాలలకు వంద చొప్పున మధ్యాహ్న భోజనం ప్లేట్లు, గ్లాసులు ఉచితంగా అందజేశారు. అంతేకాకుండా జిల్లా పరిసత్ హైస్కూల్‌లో రూ.లక్షకు పైగా ఖర్చుతో వేదిక నిర్మించారు. ప్రతీ సంవత్సరం విద్యార్థులకు అవసరమయ్యే వస్తువులు, పరికరాలు అందజేయనున్నట్లు ప్రకటించారు.



బాద్గుణ ప్రభుత్వ పాఠశాలలో నిర్మించిన వేదిక ఇదే..



లైబ్రరీ, కంప్యూటర్ అండ్ సైన్స్ ల్యాబ్‌కు భూమిపూజ చేస్తున్న దాతలు, గ్రామస్తులు



రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

## కూలిపోయిన కల్వర్టు

జుక్కల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బంగారు పల్లి గ్రామానికి వెళ్లే దారిలో భారీ వర్షాలు కురవడంతో కల్వర్టు కూలిపోయింది. మంగళవారం ఎంపీడీవో శ్రీనివాస్ కల్వర్టును పరిశీలించి ప్రయాణికులు రహదారిపై వెళ్లడానికి తాత్కాలికంగా మరో రహదారి ఏర్పాటు చేశారు. భారీ వర్షాలు కురుస్తున్నందున జుక్కల్ మండల ప్రజలు అత్యవసర సమయంలో తప్ప వేరే సమయంలో బయట తిరగవద్దు అని ఆయన అన్నారు. వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ స్తంభాల వద్ద పంట పొలాల మోటార్ల వద్ద రైతులు వెళ్లవద్దని ఆయన సూచించారు. రైతులు పంట పొలాలకు వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఎల్‌సి రాజు పాల్గొన్నారు.



బీర్కూర్‌లో ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లు

## ఆశా వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలి

బీర్కూర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా వర్కర్ల డిమాండ్లు అన్నింటిని నెరవేర్చాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. మంగళవారం బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆశా వర్కర్ల కు నెలకు 18 వేల ఫిక్స్ డ్ వేతనాన్ని చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్‌లు అన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

**ఎల్లారెడ్డి రూరల్:** ఆశావర్కర్లకు సకాలంలో వేతనాలు ఇవ్వాలని ఎల్లారెడ్డి మండలంలోని ఆశావర్కర్లు మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ శరత్‌ను కలిసి కోరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై నెల పారితోషకాలు ఇప్పటి వరకు అందలేవని వెంటనే ఇవ్వాలని, ఆగస్టు పారితోషకాలు కూడా ఆలస్యం చేయకుండా చెల్లించేవిధంగా చూడాలన్నారు. ఆశావర్కర్లు గతంలో సమ్మె చేసిన సమయంలో ఉన్నతాధికారులు రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి ఇచ్చిన హామీలను ఏళ్లు గడిచిన అమలు చేయడం లేదని ఆరోపించారు.

## సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

మద్నూర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రైతుల కోసం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా మండలానికి 212 వ్యవసాయ పనిముట్లు మంజూరు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి రాజు వెల్లడించారు. బ్యాటరీ స్ప్రేయర్ 160, తైవాన్ స్ప్రేయర్ -24, రోటోవేటర్-10, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్-3, కేజీవీల్, డిస్క్ హ్యారో, కల్టివేటర్ -11, పవర్ వీడర్1, మొత్తం 212 వ్యవసాయ పనిముట్లకు 14.80 లక్షల రూపాయలు మండలానికి మంజూరు కావడం జరిగిందని పేర్కొన్నారు. పనిముట్లను చిన్న, సన్నకారు రైతులకు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీ, మిగతా రైతులకు 40శాతం సబ్సిడీ వర్తిస్తుందని సూచించారు. వ్యవసాయ పనిముట్లు కావాల్సిన రైతులు ఆయా గ్రామాల ఏఈవోల వద్ద ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, ట్రాక్టర్ ఆర్‌సీ, దరఖాస్తు ఫారమ్, రైతు ఫోటోలతో ఇవ్వాలని తెలిపారు.



సంజీవరావును సన్మానిస్తున్న దృశ్యం

## బాన్సువాడలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

బాన్సువాడ టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ పట్టణంలో మంగళవారం ఫొటో, వీడియోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేడు చాలా ఫొటోగ్రఫీతో ఉపాధి పొందుతున్నారంటే అది కేవలం లూయిస్ డాగురే కారణమన్నారు. అనంతరం బాన్సువాడ సీనియర్ ఫోటోగ్రాఫర్ దండు సంజీవరావును శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి శేఖర్, కోశాధికారి వెంకటేశ్, గంగాధర్ యాదవ్, దత్తు, ఫయాజ్, సభ్యులు తదితరులున్నారు.

## అంటువ్యాధులకు దూరంగా ఉండాలి

జుక్కల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలంలో వివిధ గ్రామాలలో వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అంటూ వ్యాధులు చూడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీఓ రాము తెలిపారు. మంగళవారం జుక్కల్ మండలం కే కల్లాలి గ్రామంలో మురుగు కాలువలను పారిశుద్ధ్య సిబ్బందిచే శుభ్రం చేయించి అనంతరం ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. వర్షాకాలం కాలం ఉన్నందున గ్రామాలలో గుంతలలో నీరు నిల్వ ఉండకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు నీరును పక్కకు తొలగించాలన్నారు.



నసురుల్లాబాద్‌లో గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

## పీఆర్‌టీయూ గోడప్రతుల ఆవిష్కరణ

నసురుల్లాబాద్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్ అంతం పీఆర్‌టీయూ పంతమని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు హన్మాండ్లు అన్నారు. మంగళవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పీఆర్‌టీయూ మహాధర్నా గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 1వ తేది నాడు పీఆర్‌టీయూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు చేపట్టబోయే ఒక రోజు మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి శ్రీచంద్, రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పాల్వంచ:** సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా పోస్టర్లను మంగళవారం పాల్వంచ ఎంఈవో రామ్మోహన్‌రావు, పీఆర్‌టీయూ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పీఆర్టఈయూ పప్రతినిధులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట బాల్‌రాజు, కార్యదర్శి అందయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటలపై సర్వే చేయిస్తాం

### జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావు



డోంగ్లీలో నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మద్నూర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణితో వరుసగా కురుస్తున్న వర్షానికి ఉమ్మడి మద్నూర్ మండలంలోని ఆయా గ్రామాలలో పెసర, సోయా, మినుము పంటలు వరదల్లో దెబ్బతిన్నాయి. జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు మంగళవారం డోంగ్లీ మండలంలోని లింబూర్ శివారులో మద్నూర్ మండలంలోని దన్నూర్, సోమూర్ శివారులో వ్యవసాయ అధికారులతో కలిసి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ నష్టపోయిన పంట సర్వే చేయిస్తానని హామీ ఇవ్వడంతో పాటు ఎంత మేరకు నష్టపోయిందో అంచనా వేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు డోంగ్లీ మండల ప్రత్యేక అధికారి బిచ్కుంద ఏడీఏ అమీనాభి, మండల వ్యవసాయ అధికారి శివకుమార్, ఏఈవో సంపత్, రైతులు దేవిదాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

**పిట్లం:** మండలంలో భారీ వర్షాలు వరద ప్రవహానికి కొట్టుకపోయిన రోడ్లు, బ్రిడ్జిలను మంగళవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావ్ పరిశీలించారు. మండలంలో వర్షానికి దెబ్బతిన్న వంతెనలు తిమ్మనగర్ గ్రామ శివారులోని కాకివాడు, కంబాపూర్ గ్రామంలోని వంతెనలను ఎమ్మెల్యే మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసీ వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, నాయకులు రాంరెడ్డి, హన్మండ్లు, విండో చైర్మెన్ శపథంరెడ్డి, అశోక్, ఇమ్మురోజ్, చంద్రశేఖర్, మొయిన్, రవి, తదితరులు పాల్గొన్నారు.

**జుక్కల్:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు జుక్కల్ మండలంలో నాగులుగాం గ్రామంలో సుమారు 60 ఎకరాలు సోయపంట నష్టపోవడంతో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావు పరిశీలించారు. మంగళవారం రోజు వివిధ గ్రామాలను సందర్శించి వరదలతో నష్టపోయిన పంటలను ఆయన పరిశీలించారు. నష్టపోయిన రైతులను గుర్తించి త్వరలోనే నష్ట పరిహారం వచ్చే విధంగా చూస్తానని ఆయన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

# యూరియా కావాలంటే..

(5వ పేజీ తరువాయి)

ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 2952 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉండగా ఇందులో ప్రైవేట్ డీలర్ల వద్ద 2060 మెట్రిక్ టన్నులు సొసైటిల వద్ద 652 మెట్రిక్ టన్నులు, మార్క్‌ఫెడ్ వద్ద 240 మెట్రిక్ టన్నుల స్టాక్ ఉంది. ప్రస్తుతం సొసైటీల వద్ద నిల్వలు లేకపోవడంతో రైతులు ప్రైవేట్ డీలర్లను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న డీలర్లు యూరియాతో పాటు ఇతర ఎరువులను అంటగడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రైతులు వరి,పత్తి, మొక్కజొన్న, సోయా పంటలకు యూరియాను ఎక్కువగా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో యూరియా కావాలంటే డీలర్లు ఇతర ఎరువులు కొనాలంటూ లింక్ పెడుతున్నారు. ఐదు బస్తాల యూరియా కావాలంటే అంతే ధరతో ఇతర ఎరువులు, పురుగుల మందులు కొంటేనే ఇస్తామని షరతులు విధిస్తున్నారు. యూరియాతో పాటు నానో యూరియాను అంటగడుతున్నారు. అదేవిధంగా యూరియాకు డిమాండ్ పెరగడంతో కొందరు ప్రైవేట్ డీలర్లు బస్తాపై రూ.50 అదనంగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి రాయతీ పోగా రూ.1350కి విక్రయించాల్సి ఉండగా కొందరు డీలర్లు రూ.1400ల చొప్పున అమ్ముతూ దోపిడీ చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు.

### నానో యూరియాపై రైతులకు అవగాహన

జిల్లాలో సాధారణ యూరియాతో పాటు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వినియోగించేందుకు వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు, అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. సొసైటిలలో యూరియాకు బదులు నానో యూరియాను వినియోగించాలంటూ రైతులకు ప్రమోట్ చేస్తున్నారు. ద్రవరూపంలో ఉండే నానో యూరియాలోను యూరియాతో సమానమైన నత్రజని ఉంటుంది. పైగాదీని రవాణా, నిల్వ వినియోగం కూడా సులభం. అంతేకాక రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుందని అధికారులు చెబుతున్నారు. పంట వేసిన తర్వాత మొదట సాధారణ యూరియా వీపీ గాని వాడాలని పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా పిచికారీ చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. నానో యూరియా వాడడం ద్వారా యూరియా వినియోగాన్ని 25 నుంచి 40 శాతం తగ్గించవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయశాఖ రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. నానో యూరియాను ఎలా పిచికారీ చేయాలో ప్రత్యేకంగా చూపిస్తున్నారు.

### జిల్లాలో పంటల సాగు వివరాలు

| పంట | లక్ష్యం(ఎకరాలలో) | సాగైంది |
|---|---|---|
| వరి | 3,18,342 | 3,10,573 |
| సోయాబిన్ | 84,220 | 80,021 |
| మొక్కజొన్న | 52,016 | 50,728 |
| పత్తి | 34,459 | 31,463 |
| కందులు | 21,300 | 50,511 |
| పెసర్లు | 4,347 | 3192 |
| మినుములు | 2,933 | 2557 |
| చెరుకు | 4100 | 510 |
| ఇతరపంటలు | 1200 | 53 |
| మొత్తం | 5,36,140 | 5,30,155 |

### ఇతర ఎరువులను అంటగడుతున్నారు

● గంగులు, రైతు, బీర్కూరు



యూరియా కొనాలంటే దాంతో పాటు ఇతర ఎరువులు కూడా అంటగడుతున్నారు. 5 బస్తాల యూరియా కొనాలంటే ఒక బస్తా క్యాలిసయం, ఇతర పురుగుల మందులు కొనాల్సిందేనని వ్యాపారులు చెబుతున్నారు. అవసరం కోసం తప్పని పరిస్థితులలో వాటిని కూడా కోనాల్సి వస్తుంది. ఇతర కాంప్లెక్స్ ఎరువుల ధరలు బాగా పెరగడంతో యూరియానే వాడాల్సి వస్తుంది.

### ప్రైవేట్ డీలర్లు దోపిడీకి పాల్పడితే చర్యలు తీసుకుంటాం

● మోహన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖాధికారి

యూరియా పేరిట ప్రైవేట్ డీలర్లు రైతుల నుంచి దోపిడీ చేసిన, కొరత సృష్టించిన వారిపై చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం జిల్లాలో యూరియా కొరత లేదు. ఇప్పటికే 41 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులు వినియోగించారు. ప్రస్తుతం 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయి. మరో 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉంది. రైతులు యూరియా కంటే నానో యూరియాను వినియోగిస్తే బాగుంటుంది.

## నీరు నిల్వ లేకుండా చూడాలి

● సహాయక చర్యలను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్

ఎల్లారెడ్డి, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): అధిక వర్షాలు కురవడం వల్ల లోతట్టు ప్రాంతాలలో నిలిచి ఉన్న వర్షపు నీటిని జెసిబి సహాయంతో దిగువకు వెళ్లేలా వార్డు అధికారులు ఎప్పటికప్పుడు వార్డులలో పర్యటించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీలోని వివిధ వార్డు లలో పర్యటించి వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వార్డు అధికారాలు, మురికి నీరు, పారిశుధ్యం, పట్ల ఎప్పటికప్పుడు శుభ్రంగా ఇదే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఆయనతో పాటు వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు నష్టపోయిన పంటల పరిశీలన

పెద్ద కొడప్‌గల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): గత మూడు రోజుల కిందట కురిసిన భారీ వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి. దీంతో మంగళవారం వ్యవసాయశాఖ అధికారులు మండలంలోని ఆయా గ్రామాలలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఆరుతడి పంట కింద మండలంలో మెజారిటీ రైతులు పత్తి, సోయా, మొక్క జొన్న లాంటి పంటలను సాగుచేశారు. ఒకే రోజున భారీ వర్షం కురియడంతో పంటలు నీట మునిగాయి. లింగం పల్లి క్లస్టర్ పరిధిలోని విఠల్‌వాడీ, లింగంపల్లి, చింతల్ వాడీ, విఠల్‌వాడీ తాండ పరిధిలో పంటలు దెబ్బతినగా ఏఈవో మాధవి రైతుల తో కలిసి పంట నష్టం వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంట నష్టం ప్రాథమిక సర్వేను నిర్వహిస్తున్నామని, ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఏఈవో తెలిపారు.

## హిందీలో పీహెచ్‌డీ పట్టా పొందిన నాగ్‌నాథ్

పెద్ద కొడప్‌గల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): పెద్ద కొడప్‌గల్ ఉన్నత పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయులు నాగ్‌నాథ్ మంగళవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ నారాయణన్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ కుమార్ మొగులారం చేతుల మీదుగా హిందీ సబ్జెక్టుపై పిహెచ్‌డిలో పట్టా పొందారు. ఈ సందర్భంగా నాగ్‌నాథ్ మాట్లాడుతు తాను హిందీలో పిహెచ్‌డి పట్టా పొందేందుకు గాను తన భార్య, తమ్ముడు, పాఠశాల తోటి సిబ్బంది సహకారం మరవలేనిదన్నారు. పిహెచ్‌డి పట్టా పొందిన నాగ్‌నాథ్‌ను జుక్కల్ మండంలోని పడంపల్లి గ్రామస్తులతో పాటు, పెద్ద కొడప్‌గల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## మామిడి తోటలను పునరుద్ధరించాలి

● వీడియో కాన్ఫరెన్సు ద్వారా రైతులకు అవగాహన

కామారెడ్డి రూరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో గల రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమాన్ని మంగళవారం శాస్త్రవేత్తలతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారని ఏఈవో దేవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పాత ముదురు మామిడి తోటలకు కొత్త జీవం పునరుద్దరణను చేసుకోవాలని సూచించారు. అలాగే వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని పంటలను ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారులను సంప్రదించి తగిన సూచనలు తీసుకోవాలని తెలిపారు. పంటలకు ఎమైన రోగాలు వచ్చినప్పుడు సాంకేతిక వ్యవసాయంలో డ్రోన్‌ను వినియోగించుకోవాలని సూచించారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన కాసుల

బాన్సువాడటౌన్ , ఆగష్టు 19 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీర్కూర్ మాజీ సర్పంచ్ సానెపు గంగారాంను మంగళవారం రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్ పరామర్శించారు.

# పంటలను ముంచెత్తిన వరదలు

### 2128 ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు



చింతల్‌వాడిలో వరదలకు కొట్టుకుపోయిన పత్తిపంట

కామారెడ్డి, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు వరదలు రైతన్న పంటలను ముంచెత్తాయి. పంట పొలాల్లో భారీగా వరద చేరడంతో వేల ఎకరాలలో పంటలకు నష్టం వాటిల్లింది. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించగా జిల్లా వ్యాప్తంగా 2128 ఎకరాలలో పంటలు నీటమునిగినట్లు గుర్తించారు. ఇందులో ఎక్కువగా వరి,సోయాబిన్ పంటలకు నష్టం వాటిల్లింది. ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో వరి 1442 ఎకరాలలో నీటమునుగగా,మొక్కజొన్న 13 ఎకరాలలో,సోయాబిన్ 3 ఎకరాలలో నష్టం వాటిల్లింది. బాన్సువాడ డివిజన్ పరిధిలో సోయాబిన్ 1067 ఎకరాలు, మొక్కజొన్న 70 ఎకరాలు, పత్తి 50 ఎకరాలలో పెసర్లు 15 ఎకరాలలో దెబ్బతింది. కామారెడ్డి డివిజన్ పరిధిలో వరి 8 ఎకరాలలో వరదనీటిలో మునిగినట్లు అధికారులు గుర్తించారు.

### దోమకొండలో కూలిన ఇల్లు

**దోమకొండ:** మండల కేంద్రానికి చెందిన వైట్ల గంగవ్వ ఇల్లు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి కూలిపోయింది. కూలిన ఇల్లును మంగళవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి చేస్తామని బాధితురాలికి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో తీగల తిర్మల్‌గౌడ్, అనంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### దేవుని చెరువు ఫీడర్ చానల్‌కు గండి

**లింగంపేట:** లింగంపేట మండలంలోని శెట్పల్లి, అయ్యపల్లి, అయ్యపల్లి తండా దేవుని చెరువు ఫీడర్ చానల్‌కు గండిపడి నీరు వృదాగా పోతుందని రైతులు ఆవేధన చెందుతున్నారు. ఆ ఫీడరచానల్ ద్వారా దేవుని చెరువుతో పాటు మరో 6చెరువులు నీరు లేక వెల వెలబోతున్నాయని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. భారి వర్షాలు ఫీడర్ చానల్‌కు గండి పడడంతో నీరు వృధాగా పోతుందని దీంతో చెరువులు నిండుకోవడం లేదని రైతులు అంటున్నారు. నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి వెంటనే ఫీడర్‌చానల్‌కు ఏర్పడిన గండిని పూడ్చి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

### మంజీరా వరద ఉధృతికి జల దిగ్బంధంలో శివాలయం

**నాగిరెడ్డిపేట:** సింగూర్ ప్రాజెక్టు నీటి విడుదలతో మంజీరా నది వరద ఉధృతికి మంజీరా తీరా ప్రాంతంలోని శివాలయం జలదిగ్బంధమైంది. మండలంలోని గోలి లింగాల్ గ్రామ శివారులోని మంజీరా నది ఒడ్డున గల శివాలయం సింగూర్ ప్రాజెక్టు నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి నీటిని విడుదల చేస్తుండడంతో మంజీరా నది వరద నీటితో ఉప్పొంగి ప్రవహిస్తున్నందున నది ఒడ్డున గల శివాలయం నీట మునిగింది.

### నేల కొరిగిన సోయా పంటలు

**పిట్లం:** భారీ వర్షానికి మండలంలోని ఆయా గ్రామాలలో చెతి కొచ్చిన పంటలు సోయ, మినుము, పెసర పూర్తి దెబ్బతిన్నాయని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కొరుతున్నారు. మంగళవారం మండలంలోని కంబాపూర్ గ్రామంలో వర్షానికి నస్టపోయిన రైతు సోయ పంటలను వ్యవసాయశాఖ ఎఈఓ లావణ్య క్షేత్రస్థాయిలో వెళ్ళి పరిశీలించారు.వర్షానికి నష్టపొయిన రైతుల వివరాలు పరిశీలించి జిల్లా అధికారులకు నివేదికలు పంపించడం జరుగుతుందన్నారు. రైతులు చెతి కొచ్చిన పంటలు వర్షానికి నీటిలో మునిగి పోవడంతో దిక్కుతోచని స్థితిలో పోలాల వద్దకు వెళ్ళి పంటలు చూసి అవేదన వ్యక్తం చెస్తున్నారు.ప్రభుత్వం అదుకొవాలని వేడుకుంటున్నారు.



గోలి లింగాల్ గ్రామ శివారులో మంజీరా నీటితో జల దిగ్బంధమైన శివాలయం



## వరి బోనస్ చెల్లించాలని తహసీల్దార్‌కు వినతి

పెద్ద కొడప్‌గల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): గత రబీ సీజన్‌లో రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా తూకం వేసిన వరి ధాన్యానికి బోనస్ డబ్బులను వెంటనే వారి ఖాతాలలో జమ చేయాలని మండల భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షులు బస్వరాజ్‌దేశాయ్ మాట్లాడుతు ప్రభుత్వం ఎన్నికల హామిలలో భాగంగా సన్నరకం వడ్లకు క్వింటాలకు 5 వందల రూపాయల బోనస్ అందజేస్తామని హామి ఇచ్చి కేవలం ఖరీఫ్ పంటకు మాత్రమే బోనస్ అందజేసిందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సన్నరకం ధాన్యంకు సంబందించిన బోనస్ డబ్బులను రైతుల ఖాతాలలో జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తానాజీ, కిసాన్ సంఘ్‌నాయకులు రాజు యాదవ్, మల్లిఖార్జున్, కుమార్‌సింగ్, అప్రోజ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 'సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి'

బాన్సువాడటౌన్, ఆగష్టు 19 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 20 , 21 , 22 తేదీలలో మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో నిర్వహించబోయే సీపీఐ 4వ రాష్ట్ర మహసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దుబాస్‌రాములు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రాష్ట్ర మహసభలకు జాతీయ నాయకులు , సీపీఐ పార్టీ ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ , పార్లమెంట్ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని , సీపీఐ నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.